1 ● RF(A)/100/3302

ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]
ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45 ]
Total No. of Questions : 45 ]

**A**

**CCE RF**
**UNREVISED**
**FULL SYLLABUS**

Question Paper Serial No. **100**

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

**Code No. : 04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
## Subject : First Language — TELUGU
**(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Fresh)**

ದಿನಾಂಕ : 31. 03. 2023 ] [ Date : 31. 03. 2023

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

**విద్యార్థులకు సాధారణ సూచనలు :**

1. ఈ ప్రశ్నపత్రిక లక్ష్యాత్మక మరియు విషయాత్మక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/ మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

[ Turn over

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

**Tear here**

**I.** **కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి :** **6 × 1 = 6**

1. డు, ము, వు లు — ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఎ) ప్రథమా విభక్తి

(బి) ద్వితీయా విభక్తి

(సి) తృతీయా విభక్తి

(డి) చతుర్థీ విభక్తి

2. అన్న, తమ్ముడు, గురువు, చెల్లెలు — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

(ఎ) అన్న

(బి) తమ్ముడు

(సి) గురువు

(డి) చెల్లెలు

3. ఇరులు — ఇది ఈ గణమగును

(ఎ) భ గణం

(బి) న గణం

(సి) ర గణం

(డి) త గణం

4. రాముడు మంచి బాలుడు — ఇందలి నామవాచక పదము

(ఎ) రాముడు

(బి) మంచి

(సి) బాలుడు

(డి) ఏదికాదు

5. రత్నాకరము — ఇది ఈ సంధియగును

(ఎ) సవర్ణదీర్ఘ సంధి

(బి) గుణ సంధి

(సి) యణాదేశ సంధి

(డి) వృద్ధి సంధి

[ Turn over

6. నాలుగు మాసాలు — ఇది ఈ సమాసమగును

(ఎ) ద్వంద్వ సమాసం

(బి) కర్మధారయ సమాసం

(సి) షష్ఠీతత్పురుష సమాసం

(డి) ద్విగు సమాసం

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి :** **4 × 1 = 4**

7. ఆ, ఈ, ఏ లు : త్రికములు :: య, వ, ర లు : ......................... .

8. శ్రీ : సిరి :: అటవి : ......................... .

9. తక్కువ × ఎక్కువ :: ఏకం × ......................... .

10. ఔదల = తల :: ఉద్యోగం = : ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** **7 × 1 = 7**

11. వాణిజ్యవేత్త ఎలాంటివాడు ?

12. రేపు మీద చూపున్నది ఎవరికి ?

13. సామెతలలో ఎన్ని వాక్యాలుంటాయి ?

14. తండ్రి మాట కోసం అడవికి వెళ్ళింది ఎవరు ?

15. తిమ్మన ఏ రంగంలో నిపుణుడు ?

16. త్రిజట కలలో రాముడెలా కనిపించాడు ?

17. వజ్రనాభుడు ఎవరిపై దండెత్తాడు ?

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20**

18. హంపి ఎలా కనబడుతుంది ?

19. ఇరులు నరులకు ఏ విధంగా మరులు కల్పిస్తాయి ?

20. కర్ణుడు ఎలాంటి అనుభూతిని పొందాడు ?

21. పాండవాంగన ఎలా బాధపడాలని కర్ణుడు ఆశిస్తాడు ?

22. ఏయే విషయాలలో మితవ్యయాన్ని పాటించాలి ?

23. కల్పన అమెరికాలో ఏయే విశ్వవిద్యాలయములలో చదివింది ?

24. ఆదాయసేకరణ అనగా ఏమి ?

25. దేని వలన కళాధర్మం నశిస్తుంది ?

26. సామెతలు ఎన్నిరకాలు ? అవి ఏవి ?

27. 'పెద్దల మాట చద్ది మూట' అని ఎందుకంటారు ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6**

28. పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు

29. దేవులపల్లి రామానుజరావు

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3**

30. "ఎక్కడి మంత్ర తంత్రముల వెక్కడి చక్రములేడ పాచికల్"

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** **1 × 3 = 3**

31. ఈ పంపాసరోవరం విస్తారమైన పద్మాల కాంతిచేత మృదువైన రతనాల కంబళము వలె కనబడుచున్నది.

**VIII. కింది సామెతలలో ఒకదానిని వివరించండి :** **1 × 3 = 3**

32. తప్పు లెన్నువారు తమ తప్పులెరుగరు.

***లేదా***

చల్లకోసము వచ్చి ముంతదాచగనేలా ?

**IX. కింది వానికి సందర్భములను వివరించండి :** **6 × 3 = 18**

33. వనధి లోపల లంకవడి గూలగంటి.

34. మాటలాడ పనికలిగి వచ్చితిని.

35. వారి క్షిప్రియం బేల యొనర్తుము.

36. ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.

37. అప్పటినుండి తిరోగమనం అన్న మాటకు చోటేలేదు.

38. గుణములే పూజాస్థానములు ప్రభూ.

**X.** కింది పద్యానికి సారాంశాన్ని రాయండి : **1 × 4 = 4**

39. ఓహో, కృషీవల! ఓ కష్టజీ

జగముల గాల్చు నీ చండాతపమున

గొడుగు పట్టును నీకు గున్నమా ిడులు

తలిరు ీవన ీచు మలయ మారుతము.

**XI.** కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : **1 × 4 = 4**

40. చదువదియెంత ................................................

.....................................................................

.....................................................................

............................ పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!

***లేదా***

ఆపదలందు ధైర్యగుణ ........................................

.....................................................................

.....................................................................

.................................. సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

**XII.** **కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :** **2 × 4 = 8**

41. వాత్సల్యం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

*లేదా*

ఆవు దూడకు చెప్పిన హితవచనములు ఏవి ?

42. భీమున్ని చంపటానికి దుర్యోధనుడు చేసిన ప్రయత్నాలను తెల్పండి.

*లేదా*

కౌరవులు పాండవుల మధ్య కలహానికి కారణాలే ?

**XIII.** **కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :**

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

43. జున్ను మీద పట్టిన ఒక విధమైన బూజును దెబ్బలకు, గంట్లను, మాన్పటానికి వాడేవారని డా. విట్‌మన్ చెప్పారు. ఆ బూజు ఎందుకు దెబ్బలను మాన్పగలుగుతుందో తెలియదు. కొన్నాళ్ళ తర్వాత పెన్సిలియంను కనుక్కోవటం జరిగింది. జున్ను మీద పట్టిన బూజులో పెన్సిలియం అనే బూజు మొక్క ఉన్నదని తేలింది. కాలిన బొబ్బల మీద తడి టీ ఆకులు వేసి కట్టుకడితే త్వరగా బొబ్బలు తగ్గుతాయని మనందరికి తెలిసిందే. టీ ఆకులో బొబ్బలను మాన్పగలిగే టీసీడు

(ఆమ్లం) ఉండటం చేత బొబ్బలు త్వరగా మాన్తాయి. నేడు వాడుక ఉన్న లేపనాలలో టీసీడు (ఆమ్లం) వాడుతున్నారు.

పొడోఫిల్లం హెక్సానోరం, పొడోఫిల్లం పెల్టేటం మొక్కల నుండి తీసిన మందులు కూడ పుట్టు కురుపులను కుదర్చటానికి పనికి వస్తాయని ఈ మధ్యనే స్విస్ ఫార్మాస్యూటికల్ సంస్థ తెలియజేసింది. పొడోఫిల్లం మొక్కనుండి తీసిన ఒక విధమైన జిగురును చర్మంపై మొలిచిన చిన్నచిన్న పులిపిరి కాయలను తీసివేయటానికి వాడుతారు.

ప్రశ్నలు :

అ) టీసీకు ఆసీడు (ఆమ్లం) దేనికి వాడతారు ?

ఆ) పొడోఫిల్లం హెక్సానోరం, పొడోఫిల్లం పెల్టేటం మొక్కలనుండి తీసిన మందును ఏయే రోగాలకు వాడతారు ?

**XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి : 1 × 5 = 5**

44. మీ ఊరికి బస్సు సౌకర్యం కల్పించమని కోరుతూ రవాణాశాఖాధికారిగారికి ఒక లేఖ వ్రాయుము.

***లేదా***

మీ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకలను వివరిస్తూ నీ మిత్రునికి లేఖ రాయండి.

**XV. కింది వానిలో ఒకదానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5**

45. వార్తాపత్రికలు.

***లేదా***

వాతావరణకాలుష్యం – నివారణోపాయాలు.